## కొత్తగూడెం సిగలో మరో మణిహారం



- ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు నేడు స్థల పరిశీలన
- యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరు
- ఇక ప్రపంచ వ్యాప్తంగా భద్రాద్రి జిల్లా ఖ్యాతి
- నేడు స్థల పరిశీలనకు తుమ్మల
- ఫలించిన కూనంనేని కృషి

2లో..

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 23 | జూలై | 2025
పేజీలు : 8

# మహిళలంతా మహారాణులు కావాలి



- బలోపేతానికి ప్రభుత్వం మరింత చేయూతనివ్వాలి
- నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు
- రుణాల చెక్కులు, రేషన్ కార్డులు అందజేత



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** మహిళంతా మహరాణులు కావాలని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అకాంక్షించారు. మంగళవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఇందిరాస్త్రీ శక్తి నియోజకవర్గ సంబురాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మహిళలు బతుకమ్మలతో కోలాట నృత్యాల నడుమ ఎంఎల్ఏకు ఘనస్వాగతం పలికారు. జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం ఎంఎల్ఏ కూనంనేని మాట్లాడుతూ స్త్రీశక్తి ఎంతో గొప్పదని, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం మరింత చొరచూపాలన్నారు. ప్రతీ మహిళకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ఇప్పుడందిస్తున్న ప్రమాదబీమాతో పాటు మహిళా సంఘాల సభ్యులతో పాటు కుటుంబ సభ్యులు ఆస్పత్రి నుండి బయటకు వచ్చేంత వరకు అయ్యే ఖర్చును బీమా రూపంలో ప్రభుత్వం చెల్లించాలన్నారు. ప్రభుత్వం నుండి మహిళాసంఘాలకు అందుతున్న బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగుతున్నారని, ఇకనుండి కూడా మరింతగా ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. మహిళలను కోటీశ్వర్లును చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఇచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలనెలా ఆర్థిక చేయత కూడా అందించేందుకు ప్రణాళికలు చరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 2981 మహిళా సంగాలున్నాయని, 157 సంఘాలకు

మిగతా 2లో..

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు
# సమన్వయంతో పని చేయాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత అమలు కార్యక్రమాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మ ణ్ కుమార్, సిఎస్‌కె రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం

మిగతా 2లో..

- భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు
- ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య లేకుండా చర్యలు
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మంత్రులు నిర్వహించిన విసిలో పాల్గొన్న కలెక్టర్

## పాడి పంటలను
# ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ సంస్థ ఎండి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డెయిరీ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం 1975లో విజయ డెయిరీ యూనిట్ ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం విజయ డెయిరీ భవనాన్ని రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. విజయ డెయిరీ యూనిట్ నందు సోలార్ ప్యానల్స్

మిగతా 2లో..

- విజయ డెయిరీ అధునీకరణకు ప్రణాళికలు రూపొందించాలి
- విజయ డెయిరీకి నీటి సరఫరా ఏర్పాటు
- విజయ డెయిరీని తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

# కొత్తగూడెం సిగలో మరో మణిహారం

**పజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం సిగలో మరో మణిహారం చేరనుంది. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నేడు స్థల పరిశీలన చేయనున్నారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో భారతమాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట యూనివర్సిటీ నెల కొల్పేందుకు మార్గం సుగుమమైంది. ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో భద్రాద్రి ఖ్యాతి విశ్వ వ్యాప్తం కానుంది. గత నెలనే యూనివర్సిటీ ఏర్పాటుకు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా నేడు స్థల పరిశీలనతో ముందడుగు పడింది.

**ప్రపంచంలోనే రెండోది...**

కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు కానున్న ఎర్త్ యూనివర్సిటీ ప్రపంచంలోనే రెండోది. మొదటి యూనివర్సిటి అమెరికాలో ఉంది. సుమారు 300 ఎక రాల్లో దీనిని ఏర్పాటు చేయనున్నారు. ఈ యూనివర్సిటీతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు లభి స్తుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మంది విద్యా, ఉపాధి అవకాశాలకు మార్గం సుగుమమైనట్లే. పెద్దఎత్తున యువశాస్త్రవేత్తలు ఇక్కడి నుండే దేశభవిష్యత్‌కు బాటలు వేయబోతున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్రపోషించనున్నాయి. నేడు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు యూనివర్సిటికీ ఏర్పాటు చేయబోయే స్థలాన్ని పరి శీలించనున్నారు.

**విశ్వఖ్యాతి...**

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ఏర్పాటు చేయబోయే




ఎర్త్ యూనివర్సిటీతో భద్రాద్రి కొత్తగూడెం ఖ్యాతి విశ్వ వ్యాపితం కానుంది. ఇప్పటికే భద్రాద్రి జిల్లా పేరు పలు సందర్భాల్లో మార్మోగుతుంటుంది. భద్రాద్రి రామాలయం, సింగరేణి బొగ్గుగనులు, కేటిపిఎస్, ఐటిసి పిఎస్‌పిడి(బిపి ఎల్), బిటిపిఎస్, నవభారత్ వంటి వాటితో ప్రపంచ గుర్తింపు పొందిన విషయం విధితమే. ఇక్కడి నుండి చదు వుల నిమిత్తం యువత పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు తర లిపోయే పరిస్థితి నుండి దేశ విదేశాలకు చెందిన ఎందరో చదువుల కోసం ఇక్కడికి రాబోతున్నారు అనే దాంట్లో ఎలాంటి సందేహం లేదు.

**యూనివర్సిటీ పరిధిలో అందించే కోర్సులు ఇలే...**

డా.మన్మోహన్ సింగ్ పేరిట ఏర్పాటు కాబోయే ఎర్త్ యూనివర్సిటిలో పలు రకాల కోర్సులను ప్రవశపెట్టేం దుకు కూడా క్యాబినేట్‌లో నిర్ణయం జరిగింది.

* యుజి బిఎస్ఇ ప్రోగ్రాంలో జియాలజీ, ఎన్విరానమెం టల్ సైన్స్, జియో ఫిజిక్స్, జియో కెమిస్ట్రి,
* పిజి ఎంఎస్‌సి ప్రోగ్రాంలో జియోలజీ, ఎన్విరానమెంట్ సైన్స్, జియో ఫిజిక్స్, కెమిస్ట్రి.
* పిహెచ్‌డి ప్రోగ్రాంలో యూజిసి నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బిటెక్ ప్రోగ్రా మ్‌లో ఉన్న మైనింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజ నీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలోని ప్రతీ కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో కోర్సులు అందించనున్నారు.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు...**

మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అపాధి అవకాశాలు లభించనున్నాయి. వేలాది మంది ఉన్నత చదువులకు కొత్తగూడెం కేంద్రం బిందువు కానుంది. అనేక మంది శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దబడబోతు న్నారు. మరో ప్రక్క పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా రానున్నాయి. సింగరేణి గనులతో పాటు పలు సహజన వనరులున్న ఈ జిల్లా వైపు ప్రపంచం కన్నెత్తి చూడబో తోంది.

**పట్టువీడని విక్రమార్కుడు కూనంనేని...**

కొత్తగూడెం ఎంఎల్‌ఏగా గెలిచిన కూనంనేని సాంబశివ రావు నియోజకవర్గాభివృద్ధికి పట్టువిడువని విక్రమార్కు నిగా పనులు చేస్తున్నారు. నియోజకర్గ ముఖ చిత్రంపై పూర్తి పట్టున్న ఆయన ఇక్కడి సహజ వనరులు, భౌగోళిక పరిస్థితులు, నైసర్గికస్వరూపం, పరిశ్రమలు, విభిన్న ప్రజలు, వారి జీవనశైలి,ఆహారపు అలవాట్లు, అభిరు చులు,కట్టుబాట్లపై పూర్తి పట్టున్న ఆయన నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి గెలిచిన మరుక్షణం నుండి ఆలోచించడం మొదలుపెట్టారు. అధికారులతో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు. పారిశ్రామికంగా ఎంతో ప్రగతి ఉన్న ఈప్రాంతం మరింత ముందుకు పోవాలంటే ఏం చేయాలో ఆలచన చేసి నివేదికలు తయారు చేయించి ప్రభుత్వ పెద్దలను కలిసి ఫైళ్లు కదిలించి ముఖ్యమంత్రి, మంత్రిమండల సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తెప్పిస్తు న్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఎర్త్ యూనివర్సిటికీ ఏర్పాటు జిల్లాలో సాగ నుండటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కృతజ్ఞతలు...**

కొత్తగూడెం నియోజకర్గంలో ఎర్త్‌యూనివర్సిటీ ఏర్పాటుకు స్థల పరిశీలనకు అంగీకారం తెలపడం, ఇందుకోసం మంత్రి తుమ్మలను నేడు పంపిస్తుండటంతో ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గంలో యూనివర్సిటీ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి మంత్రుల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరావుకు, జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, సహకరించిన పెద్దలందరికీ కూనంనేని కృతజ్ఞతలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మహిళలంతా మహారాణులు కావాలి





**మొదటిపేజీ తరువాయి)** రూ.18 కోట్ల 27 లక్షల రుణాలను అందించినట్లు తెలి పారు. 2100 సంఘాలకు వడ్డీ లేని రుణా న్ని అందించామన్నారు. పాల్వంచ సంఘా ల ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్సు కొనేందుకు రూ.36 లక్షల రుణాన్ని మహిళా సంఘాల ద్వారా ఇచ్చామన్నారు. ఆర్‌టిసి వారు ప్రతినెలా రూ. 69634 లను చెల్లిస్తారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి పట్టుపట్టి పనులు చేస్తున్నామని, 30 ఏళ్ల వయస్సు నుండే తాను ప్రజాక్షేత్రంలో చురు కుగా పనిచేస్తున్నానని, తాను కొత్తగూడెం కేంద్రంగా ఆనేక కాలనీలు నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు రెండో సారి తనను ఎంఎల్‌గా గెలిపించారని, మీ రుణం తీర్చుకుంటానని చె ప్పారు. ప్రతీ పల్లె,బస్తీల్లో కూడా సిసి రోడ్లు, డ్రైన్లు, మౌళిక సదుపాయా ల కల్పనకు పలు రకాల నిధుల ద్వారా ప్రభుత్వంతో మాట్లాడి అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నా మన్నారు. అనంతరం నూతన రేషన్ కార్డులు, మహిళ సంఘాలకు చెక్కులు, ప్రమాదబీమా చెక్కులు అందజేశారు. ముందుగా మహిళా సంఘాల ద్వారా క్లబ్ ప్రాంగణంలో ఏర్పా టు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను ఆయన పరిశీలించి నిర్వాహకులను అభి నందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత,ఆర్‌డిఓ మధు, జెడ్పిసిఇఓ నాగలక్ష్మి , కొత్తగూడెం, లక్ష్మి దేవిపల్లి, చంచుపల్లి,సుజాతన గర్ తహశిల్దార్లు పుల్లయ్య, శిరీష, రామకృష్ణ, కృష్ణప్రసాద్‌తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా,కొత్వాల శ్రీనివాసరావు, మండె వీరహనుమంతరావు, నాగసీతారాములు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు
# సమన్వయంతో పని చేయాలి



**మొదటిపేజీ తరువాయి)** సమీక్షించారు. ఖమ్మం కలెక్ట రేట్ నుంచి ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం వంటి కార్యక్రమాల అమలుపై మంత్రులు సమీక్షించారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యలపై దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులో చేసినందుకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా బస్‌డిపో, బస్ స్టేషన్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లందు, సింగరేణి మండలాల్లో ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సత్తుపల్లి మండలానికి ముల్క లపల్లి నుంచి ఇసుక తెచ్చుకునేలా సమన్వయంతో పనిచేస్తామన్నారు. విసి అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరగ కుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసి బోధన నాణ్యతను పరిశీలించాలన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కోసం మంత్రులు, స్థానిక నాయకుల సమన్వయంతో ఏర్పాటు చేయాలన్నారు. పాలేరు, వైరా, సత్తుపల్లికి నూతనంగా మంజూరైన ఐటిఐ ఏటిసి కేంద్రాల నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక పూర్తి చేయాల న్నారు.ఈ సమావేశంలో జెడ్పిసిఈవో దీక్షా రైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, డిఎంఅండ్‌హెచ్‌వో కళావతి బాయి, హౌజింగ్ పిడి శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జ్యోతి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, డిడబ్ల్యూవో రాంగోపాల్‌రెడ్డి, కార్మిక, అటవీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు

**మొదటిపేజీ తరువాయి)** ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవ సరం లేదన్నారు. మంచినీటిని కూడా మున్సిపాలిటీ ద్వారా సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ శాఖాధికా రులను ఆదేశించారు. విజయ డెయిరీ చుట్టు పక్కల కాలనీల్లోని డ్రైనేజీ నీరు సంస్థలోకి వస్తున్నాయని దీని కోసం డ్రైన్ డైవర్షన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యచరణ చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో విజయ డెయిరీ చిల్లింగ్ యూనిట్ల అధునీకరణకు తగు చర్యలు తీసుకోవాల న్నారు. పాడి ఉత్పత్తులు తగ్గిపోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డెయిరీ అధునీకరణకు, ఖర్చు తగ్గించి ఆదాయాన్ని పెంచేందుకు మార్గాలను అన్వేషించాలన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విజయ డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్షిస్తామన్నారు. నీటి సరఫరా, శానిటేషన్ పై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవనం పాతదైనందున ప్రత్యామ్నాయంగా ఎక్కడికైనా షిఫ్ట్ చేయవచ్చా అనేది చూస్తామన్నారు. విజయ డెయిరీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎండి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పాడి పంటలు ఉన్న గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. పంటతో పాటు పాడి ఉంటేనే గ్రామాలు కళకళలాడతాయన్నారు. ప్రైవేటు కంపెనీలు అమూల్, హెరిటేజ్ కంటే మెరుగైన ధరలను విజయ డెయిరీ ద్వారా పాడి రైతులకు అందిస్తున్నామన్నారు. ప్రతి రోజు ఐదు లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామన్నారు. 10 ఎస్ఎన్ఎఫ్ వస్తే రూ. 85 దేశంలో అధిక రేటు అందిస్తున్నామన్నారు. ప్రతి రోజు 50వేల లీటర్ల పాలు సంక్షేమ శాఖ ద్వారా తల్లులకు, 50వేల లీటర్ల పాలు పిల్లలకు అందిస్తున్నామన్నారు. 20వేల లీటర్ల పాలు ప్రాసెస్ చేసుకునేలా నూతన ప్లాంట్ ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఆర్డివో జి. నర్సింహారావు, విజయ డెయిరీ డిడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దాశరథికి శత గళార్చనతో నివాళి



**ప్రజాపక్షం/వైరా:** దిగ్గజ తెలుగు కవి నా తెలంగాణ కోటి రతనాల వీణ అని చాటి, నిజాం రాజు తర తరాల బూజు అంటూ నిజాం ప్రజా వ్యతిరేక పాలనపై తన కలం చే అక్షర క్షిపణులను కురిపించిన కవి వైతాళికుడు దాశరథి కృష్ణమా చార్య జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద మంది కలిసి దాశరథి రచించిన ఆ చల్లని సముద్ర గర్భం గేయాన్ని ఆలపించి శత గళార్చన చేసి వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల తెగులు ఉపాధ్యాయుని వేదన, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, హింది ఉపాధ్యాయులు, భవాని, ఉపాధ్యాయులు కిరణ్, లలిత, నర్సింహారావు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విలీన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట



**-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు**
**-సిసి రోడ్లు, డ్రైన్ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్‌లో విలీనమైన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 15వ డివిజన్ కొత్తగూడెం ఎస్సి కాలనీ నందు రూ. 75 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, వెటర్నరీ ఆసుపత్రి రోడ్డులో రూ. 25 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్‌లో విలీనమైన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అధిక నిధులు



కేటాయిస్తున్నామన్నారు. విలీన ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, కార్పోరేటర్ రావూరి కరుణ, వివి పాలెం సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ కార్పోరేటర్ చేతుల నాగేశ్వరరావు, పగడాల మల్లేష్, రావుల హన్మంతరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, సంక్రాంతి నాగేశ్వరరావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల నుండి స్మశాన వాటికను కాపాడండి



**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిపిఐ వినతి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెంలో ఆక్రమణకు గురైన స్మశాన వాటికను కాపాడి అందులో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 15వ డివిజన్ కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆక్రమణలకు గురైన స్మశాన వాటికను కాపాడాలని, పలు సమస్యలపై వినతి పత్ర ం సమర్పించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ సర్వే నెం 408లో స్మశానవాటికకు 4.39 ఎకరాలు కేటాయించారని ఆయన తెలిపారు. ఎంత మంది స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించారని ఆయన అన్నారు. ఆక్రమణ నుంచి స్మశానవాటిక స్థలాన్ని కాపాడి చుట్టూ ఫెన్సింగ్ వేసి స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. సర్వే నెం. 408లో కొత్తగూడెం ఖమ్మం కార్పోరేషన్‌లో విలీనం కాక ముందే పలువురు పేదలు అల్లిపురం క్రాస్ రోడ్డు వద్ద గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వారిలో కొంత మందికి ఇంటి నెంబర్లు కేటాయించారని మరి కొంత మందికి 58 జీవోలో క్రమబద్ధీకరించుకున్నారని తెలిపారు. ఇటీవల కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొంత మంది కి నోటీసులు ఇచ్చారని తెలిపారు. గతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ ఇంటి నెంబర్లు కేటాయించాలని తెలిపినట్లు మల్లేష్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఇంటి నెంబర్లు కేటాయించి అర్హులైన వారికి ఇందిరమ్మ పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అల్లిపురంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను కొత్తగూడెం, అల్లిపురం ప్రాంతాలకు చెందిన పేదలకు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం, అల్లిపురం రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వితంతు, వృద్ధాప్య పింఛన్ల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటి వరకు మంజూరు చేయలేదని వాటిని మంజూరు చేయాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ పథకం క్రింద ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. సిసి రోడ్లు నిర్మించాలని కోరారు. గతంలో కొత్తగూడెం ఒకే డివిజన్‌గా ఉందని ఇప్పుడు రెండు డివిజన్లు చేశారని ఒక డివిజన్‌గానే కొత్తగూడెంను ఉంచాలని మంత్రిని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిశెట్టి రామనాథం, కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బుడిగె వెంకటరమణ, నాగులపల్లి రంగారావు, మాకనబోయిన నాగేశ్వరరావు, బుడిగె వెంకన్న, ముద్రబోయిన అప్పారావు, పి. రామారావు, బంధం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించాలి




**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలో ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, రైతులందరికీ యూరియా అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తల్లాడలోని దొడ్డ కృష్ణయ్య భవనంలో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాదినేని మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రధాన రసాయనిక ఎరువైన యూరియా అందుబాటులో లేకపోవటంతో రైతులు ప్రతిరోజు దుకాణాల వద్ద క్యూలైన్లో నిలబడి యూరియా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇదే అదునుగా చూసి బ్లాక్ మార్కెట్లో యూరియాను అధిక ధరలకు అమ్మే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే సహకార సంఘాల ద్వారా రైతులందరికీ యూరియా అందించాలని కోరారు. ఈ మహాసభలో రైతాంగ సమస్యలపై పోరాటాలను నిర్వహించాలని తీర్మా నం చేశారు. అనంతరం 21మందితో నూత న కమిటీని ఎన్నుకున్నగా అధ్యక్షులుగా కళ్యాణపు కృష్ణయ్య, కార్యదర్శిగా నల్లమోతు మోహన్‌రావు, సహాయ కార్యదర్శిగా భూమా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఐలూరి కోటిరెడ్డి, కోశాధికారిగా ఐలూరి రామకృష్ణరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణరెడ్డి, నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, రాజబోయిన సైదులు, పులి కృష్ణయ్య, షేక్.మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, కట్టా దర్గయ్య, పేరసాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 30, 31 డివిజన్లలో మేయర్, కమిషనర్ పర్యటన

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 30, 31 డివిజన్లలో మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం పర్యటించారు. ఆయా డివిజన్లలో కాలువలు, రోడ్లు, నిర్మాణాలను వారు పరిశీలించారు. మార్కెట్ చుట్టూ రహదారుల విస్తరణకు సంబంధించి అక్కడ ఉన్న డ్రైన్లు, రోడ్ల పరిస్థితులను మేయర్, కమిషనర్ పరిశీలించారు. మార్కెట్ చుట్టూ పక్కల ఉన్న నిర్మాణాల గురించి సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, టౌన్‌ప్లానింగ్‌అధికారులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనం విజయవంతంపై సమీక్ష




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని నడింతండాలో గల బిబిఎం స్కూల్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆగస్టు 3న నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం విజయవంతంపై సమీక్షించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విజయ్ మాట్లాడారు..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, టిజెఏసి సెక్రటరీ, టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడితో పాటు పలువురు మండల పోలీస్‌తో పాటు పలు ఆఫీస్‌ల అధికారులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి మల్లయ్య, సహాధ్యక్షులు శోభనాయక్, ధరావత్ రాములు, శంకర్, కిషన్‌నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవయ్య, ప్రచార కార్యదర్శి పెరుమాళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సాయిబాబు, మద్ది పుల్లయ్య, గుంటి మల్లిఖార్జున్, గౌరవ సలహాదారులు రాంనాయక్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యూకేషన్ హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు 202526 విద్యాసంవత్సరానికి ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, కెమిస్ట్రీ సబ్జెకుల నందు అతిధి అధ్యాపకుల నియామకం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.రవీంద్రారెడ్డి తెలిపారు. అర్హులైన అభ్యర్ధులు తమ దరఖాస్తులను సంబంధిత ధృవీకరణ పత్రాలతో ఈ నెల 24న గురువారం సాయంగ్రం 4గంటలలోపు కళాశాల నందు అందచేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్ధులు పిజిలో 50శాతం, ఇతర అభ్యర్ధులు 55శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని, పిహెచ్‌డి, నెట్, సెట్ అభ్యర్ధులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్‌ఆర్ అండ్ బిజిఎన్‌ఆర్ కళాశాల నందు అభ్యర్ధులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తునట్లు, ఇంటర్వ్యూకు హాజరై అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సరైన ధృవపత్రాలతో హాజరుకావాలని, పూర్తి వివరాలకు 9440257256, 9441786508 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధిలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్వహించాలని బిఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర పట్టణాభివృద్ధికి బిఆర్‌ఎస్ పార్టీ ఎప్పుడు ఆటంకం కాదన్నారు. పట్టణంలో చేపడతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజిని ఎవరు అడ్డుకోవటం లేదని, పనులు నాసిరకంగాను ప్రజలకు ఇబ్బంది పెట్టే విధంగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రశ్నించామని తెలిపారు. మధిర మున్సిపాల్టీలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునని తెలిపారు. అండర్ డ్రైనేజి నిర్మాణ పనులపై ప్రజలకు స్పష్టత లేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులపై నివృత్తి చేయాలే తప్పా ప్రతిపక్షంగా ప్రజల కోసం ప్రశ్నించిన బిఆర్‌ఎస్‌పై విమర్శలు చేయటం సరైన పద్దతి కాదన్నారు. ఇప్పటికైనా పాలక వర్గం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఎఎంసి మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివారావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, వైవి.అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత



**ప్రజాపక్షం/ మధిర :** మధిర రైల్వే స్టేషన్ నుండి విజయవాడ వెళ్లే మార్గం రైలు పట్టాలపై సంచరిస్తున్న మతిస్థిమితం లేని వృద్ధుడ్ని కుటుంబసభ్యులకు అప్పగించిన సంఘటన జరిగింది. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి గ్రామానికి చెందిన 80 సంవత్సరాల వృద్ధుడు మానసిక స్థితి సరిగా లేక పట్టాల మధ్య ఉండగా రైల్వే ఎస్ఎస్ సుధీర్ మధిర జిఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డికి సమాచారం అందించగా ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ సహకారంతో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించారు. అనంతరం వృద్ధుడి నుండి వివరాలు సేకరించి కుటుంబసభ్యులకు తెలుపుగా కామారెడ్డిని కుమారులు మధిరకు వచ్చి తన తండ్రిని తీసుకుని వెళ్లారు. అతి కష్టం మీద మూడు కిలో మీటర్ల నుండి వర్షంలో సదరు వృద్ధుడ్ని తీసుకుని వచ్చి అప్పగించిన ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు, రైల్వే సిబ్బందికి కుటుంబసభ్యులు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు.

# వనమహోత్సవ కార్యక్రమానికి స్థల పరిశీలన



**ప్రజాపక్షం/తల్లాడ :** వన మహోత్సవం సందర్భంగా చెట్లు నాటేందుకు తల్లాడలో ఎంపిడిఓ ఏనుగు సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు. తల్లాడ మేజర్ పంచాయతీలో వన మహోత్సవానికి అవసరమైన స్థలాన్ని తల్లాడ కొత్తగూడెం రోడ్డులో ఉన్న సప్తగిరి వెంచర్ నందు మొక్కలు నాటడానికి అనుకూలంగా ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఎపిఓ కోటయ్య,పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, సప్తగిరి వెంచర్ ప్రొప్రైటర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి





**-వివి పాలెం ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట షెడ్డు, మధ్యాహ్న భోజనం కోసం వండుతున్న కూరలు, అన్నం, సాంబారు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజు వారి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అన్ని వచ్చాయా విద్యా బోధన ఎలా ఉంది, మధ్యాహ్న భోజనం మంచిగా ఉంటుందా అని కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులతో ఇంగ్లీష్ అక్షరాలు, పదాలు చదివించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా ఉపాధ్యాయుని లాగా గణిత పాఠాలు బోధించారు. బోర్డుపై లెక్కలు రాశారు. పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల విషయ అవగాహనను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు బట్టి పట్టకుండా పాఠాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని చదవాలన్నారు. సైకిల్ నేర్చుకోవడం కోసం పడుతూ లేస్తూ ఎలాగైతే ప్రయత్నిస్తామో విద్య నేర్చుకోవడం పట్ల అదే విధంగా ఉండాలన్నారు. పాఠ్యాంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకుంటూ చదువు నేర్చుకోవాలన్నారు. అనంతరం పాఠశాల అంతా కలియ తిరిగి కావాల్సిన సదుపాయాల గురించి ప్రధానోపాధ్యాయున్ని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లు, విశాలమైన గ్రౌండ్‌ను, నూతనంగా మంజూరైన బిసి హాస్టల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణకు కంట్రోల్ రూము ఏర్పాటు

**-1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో 24 గంటలు కంట్రోల్ రూం**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విపత్తు నిర్వహణ కోసం జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు 1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము (గ్రౌండ్ ఫ్లోర్ జి13) నందు 24 గంటల పాటు జిల్లా రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో పని చేస్తుందన్నారు. మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. సహాయ సహకరాల కోసం వచ్చిన కాల్‌కు అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. వరదలు, ఇతర విపత్తుల నేపథ్యంలో ఎటువంటి సహాయ సహకరాలు అవసరం ఉన్నా లేదా ఎవరైనా ఎటువంటి ఆపదలో చిక్కుకున్నా, ఏదైనా ముఖ్యమైన సమాచారం జిల్లా యంత్రాంగానికి అందించాలన్న టోల్ ఫ్రీ నెం. 1077కు ఫోన్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

# డ్రైవింగ్‌లో మెళకువలు తెలుసుకోవాలి

**-రీజినల్ మేనేజర్ సరిరామ్**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డ్రైవింగ్‌లో మేళకువలను తెలుసుకుని ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి డ్రైవర్లు కృషి చేయాలని ఉమ్మడి ఖమ్మంజిల్లా టిజిఎస్ ఆర్టిసి రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ తెలిపారు. టిజిఎస్ ఆర్టిసిలో ప్రమాదాలకు కారణమైన డ్రైవర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఖమ్మం నూతన బస్టాండ్‌లో ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్ఎం సరిరామ్ మాట్లాడుతూ ఉత్తమ డ్రైవింగ్ మేళకువలను అలవర్చుకోవడం ద్వారా ప్రమాదాల సంఖ్యను తగ్గించుకోవచ్చునని తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి ప్రతిజ్ఞ చేయాలని డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి ఎన్. శ్రీనివాస్, సిఐ బి. సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనల గురించి, పాటించకపోవడం వల్ల జరిగే అనార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం రీజియన్ పరిధిలోని డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవెలబుల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జులై 29లోగా బెస్ట్ అవెలబుల్ స్కూల్స్ నందు మూడవ తరగతిలో ఎరుకుల జనరల్ కేటగిరిలో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 సంవత్సరానికి ఖమ్మం జిల్లాకు చెందిన బెస్ట్ అవెలబుల్ స్కూల్స్‌లో అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మూడవ తరగతిలో ఎరుకుల జనరల్ కేటగిరిలో ఒక సీటు కేటాయించడం జరిగిందన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 29 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జులై 31 మధ్యాహ్నం 12 గంటలకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన భద్రాచలం ఆఫీస్ నందు లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు కుల, నివాస, ధృవీకరణ పత్రం, గతేడాది చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని జత చేయాలన్నారు. జూన్ 29 సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెం. ఎస్ 30, సమీకృత జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులు సమర్పించాలని పివో తెలిపారు.

# ప్రతీ దుకాణం వద్ద స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రతీ దుకాణం వద్ద స్టాక్ బోర్డు ను తప్పకుండా ఏర్పాటు చేయాలని కూసుమంచి ఏడీఏ సతీష్ ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాలలో, సోసైటీలను, ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రిజిష్టర్ నిర్వహణ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుకాణం వద్ద ఉన్న స్టాక్ ను రైతులకు తెలియజేసేలా బోర్డులను ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. డీలర్లు ఎరువుల కుత్రి కొరత సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రిజిష్టర్ నిర్వహణ ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఫర్టిలైజర్స్ అండ్‌పెసిసెర్చ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు, డీలర్లు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు, రామారావు, రామ లక్ష్మడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రిని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు పంపిణీ చేశారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మంజూరు చేసిన వంట సామాగ్రిలను అందించనున్నట్లు తెలిపారు. మండలం లోని 58 ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. 10 కేజీల గిన్నె. 30 కేజీల గిన్నె, 50 కేజీలు గిన్నె, 15 కేజీల గిన్నె 1 కేజీ స్టీల్ బేషిన్, 1 కేజీ స్టీల్ కంటైనర్, 1 లీటర్ వాటర్ జగ్గు, 100 గ్రాముల స్పూన్ రైస్, 100 గ్రాముల స్పూన్ సాంబర్ తదితర వంట సామాన్లు ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏజెన్సీలు వంట సామాగ్రిని వినియోగించి రుచికరమైన వంటలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతు నరేందర్, తొర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మాయ చేస్తున్న విజయ డైరీ

**-పాల ఉత్పత్తి దారుల పేర్లు నమోదు చేయలేని పరిస్థితి..**
**-ఏప్రిల్ 2025 నుంచి చెల్లింపులు లేక రైతులు లబోదిబో**
**-రిజిష్టర్ లో చెల్లించినట్లుగా చూపుతున్న వైనం**
**-ఖమ్మం చేరేసరికి ఒక్కో డ్రమ్ముకు 15 లీటర్లు మాయం**
**-విచారణకు వచ్చిన విజయ డైరీ ఎండి**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి విజయ డైరీ నిర్వాహకులు రైతులను మాయ చేసి ముంచుతున్నారు. దాదాపు మూడు వేల లీటర్లకు లెక్కా, డొక్కా లేకుండా పోవటంతో రైతుల ఫిర్యాదు మేరకు సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందితో వచ్చి మంగళవారం విచారణ నిర్వహించారు.రైతులు పోసిన పాలకు ఏప్రిల్ 2025 నుంచి బిల్లు పడకపోవటంతో రైతులు ఆందోళనకు దిగారు. ఆయన రాకను గమనించిన పాల ఉత్పత్తి దారులు పలువురు అక్కడికి చేరుకొని జరిగిందంతా వివరించారు.. ఏప్రిల్ 2025 నుంచి పోసిన పాలకు బిల్లు రావటం లేదని వాపోయారు.. అందుకు స్పందించిన ఆయన హైదరాబాద్ స్థాయిలో ఉన్న రిజిస్టర్ పరిశీలిస్తే ప్రతినెల బిల్లు చెల్లిస్తూ వస్తున్నట్లుగా కనిపించింది.. ఇదేమని కేంద్రం నిర్వాహకులను నిలదీస్తే వాళ్లకు సంబంధం లేదని, పేమెంట్ల రిజిస్టర్ మొత్తం ఖమ్మంలోనే ఉంటుందని తెలిపారు.. అంతేకాదు ఇక్కడి నుంచి కల్లూరు కేంద్రంకు చేరుతున్న పాలు అక్కడి డ్రమ్ములో కలిపి ఖమ్మం పంపిస్తున్నట్లుగా కూడా కేంద్రం నిర్వాహకులు ఆరోపించారు.. ఇక్కడ ఒక్కో లీటర్ కు 5.7 చొప్పున ఫ్యాట్ వస్తుంటే.. కల్లూరు నుంచి ఖమ్మం వెళ్లే పాలల్లో నాలుగు పాయింట్లు కూడా రావడం లేదని రైతులు ఆరోపించారు.. మధ్యలో పాలల్లో నీళ్లు కలుస్తున్నట్లుగా వాపోయారు.. ఇది ఇలా ఉంటే కేంద్ర నుంచి పాలు ఉదయం పూట ఖమ్మం చేరాల్సి ఉండగా అందుకు భిన్నంగా రాత్రి సమయంలో తరలిస్తున్నట్లుగా కూడా విచారణలో వెల్లడైంది.. రాత్రి సమయంలో ఖమ్మం చేరుతున్న మిల్క్ పక్కదారి పడుతున్న విషయాన్ని కూడా రైతులు వివరించారు.. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ మొత్తం అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపామని, చర్యలు తీసుకుంటామని తెలిపారు.. విజయ డైరీ వల్ల నానా ఇబ్బందులు పడుతున్నాం.. రైతులు మాట్లాడుతూ విజయ డైరీ అధికారులు చెల్లింపుల సమయంలో కటింగ్ పేరుతో నానా ఇబ్బందులు పెడుతున్నట్లుగా తెలిపారు, సకాలంలో బిల్లులు రావడంలేదని, ఒక్క సత్తుపల్లి సెంటర్లోనే మూడు వేల లీటర్లకు చెందిన చెల్లింపులు గల్లంతయినట్లుగా పేర్కొన్నారు. పీఎంఆర్( ప్రొక్యూర్మెంట్ మిల్క్ రిజిస్టర్ ) షీట్ తప్పులు తడకగా ఉందని, నెలలో రెండు సార్లు బిల్లు చెల్లించాల్సి ఉండగా.. నాలుగు నెలలు గడిచినా రాలేదన్నారు.. హైదరాబాద్ స్థాయి రికార్డ్ పరిశీలిస్తే చెల్లించినట్లుగా ఉందన్నారు.. విజయ పాల డైరీ స్కాంపై సిఐడి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.. ఆదేశాలు బే ఖాతర్.. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు తదితర ప్రభుత్వ నిర్వహణలో సాగే ప్రదేశాల్లో కేవలం విజయ డైరీ మాత్రమే వాడాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ముప్పా వంతు ప్రవేట్ పాలు వాడుతున్న విషయాన్ని ఎండి గుర్తించారు.. నేరుగా హాస్టల్ వార్డెన్లకు ఫోన్ చేసి తెలుసుకున్నారు.. కొందరు విజయ డైరీ వాడుతున్నట్లుగా తెలిపారు.. సగం మంది ప్రవేట్ గా కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు..విచారణలో జనరల్ మేనేజర్ మధుసూదన్, సంస్థ జిల్లా డైరెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పేదలకు సమస్య రావద్దు**
**- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి**





**ప్రజాపక్షం/భద్రాచలం :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలుతీసుకోవాలని, పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలపై సమగ్ర నివేదికలు హేతుబద్ధంగా సమర్పించాలని అలాంటి పొరపాట్లకు తావిచ్చినా కఠిన చర్యలుంటాయని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి చట్టం అబాసు పాలుకాకుండా అధికారులు జాగ్రత్తగా పనిచేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి సమస్యలు వీలైనన్ని పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సమీపంలోనే ఇసుక నిల్వాలు గుర్తించి అందించాలన్నారు. ప్రతీ సోమవారం నిర్మాణాన్ని బట్టి వారివారి ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయని చెప్పారు. వీడియో కాన్ఫిరెన్స్ అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రింది స్థాయి సిబ్బందితో మాట్లాడారు. రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. వాటి నివేదికలు అందించాలని, ఆగస్టు 15 నాటికి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ఎలాంటి పెండింగులు లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగంవంతం అయ్యేలా చూడాలని, సిమెంట్, స్టీల్ అధికంగా అమ్మకాలుసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. వన మహోత్సవ లక్ష్యాలు పూర్తి కావాలని, అటవీ అధికారుల సహాయంతో తాటిచెట్లు అధికంగా నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల రావు, ఐటిడిటి డిడి మణెమ్మ, హౌసింగ్ పిడి రవీంధ్రనాద్, ఎస్‌సి సంక్షేమాధికారి అనసూయ, బిసి సంక్షేమాధికారి ఇందిర, విద్యాధికారి వెంకటేశ్వరాచారి, పౌరసరఫరాల మేనేజర్ త్రినాధ్ బాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మీ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- ఉపాధ్యాయులు మంచిగా పాఠాలు బోధించాలి**
**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ రోగులకు అందుతున్న సేవలు, మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది, వైద్యుల హాజరు, రోగుల రిజిష్టర్ పట్టికలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. వైద్యులు రోగులకు నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వాస్పత్రులపై ప్రజలకు నమ్మకం కుదిరేలా నాణ్యమైన సేవలు అందించాలన్నారు. సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతైనా అవసరం అన్నారు. అనంతరం ముత్యాలమ్మపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్ధుల సామర్ధ్యాన్ని పరిశీలించారు. తెలుగుభాషపై విద్యార్ధులకు ఉన్నపట్టు, రాయడం, చదవడంలో ప్రతిభను గమనించారు. విద్యార్ధులకు సరిగా పాఠాలు చెప్పాలని, వారినీ మీ పిల్లల్లా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం విద్యార్ధులతో మాట్లాడుతూ భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వారితో సరదాగా కాసేపు గడిపారు.

# నేటి విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను జయప్రథం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సహాయ కార్యదర్శి వినయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిందన్నారు. గత మూడేళ్లుగా పేద విద్యార్ధులకు రావాల్సిన ఫీజు రియింబర్స్‌మెంట్ రూ. 8వేల కోట్ల బకాయిలు పెడింగ్‌లో ఉన్నాయని, తద్వారా విద్యార్ధులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యాలు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, సరైన మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు, బాలికలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. వీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడి ఫీజులు దోపిడీ కొనసాగుతోందని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు విద్యా సంస్థలు నడవడం లేదని అన్నారు. నూతన విద్యావిధాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీతో తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. పలు రకాల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్ధులు, మేధావులు సహకరించి జయప్రథం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, జిల్లా సమితి సభ్యులు రాజ్‌కమల్, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

# డండకారణ్యంలో డిజిటల్ సైలెన్స్

**- రక్షణ,భద్రత చర్యల్లో భాగంగా ఐజి నిర్ణయం**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దండకారణ్యంలో డిజిటల్ సైలెన్స్ మొదలైంది. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహించే జవా న్లు ఇకపై సోషల్ మీడియా వేదికల్లో పాల్పంపులు చేసుకోరాదంటూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్ సంచల నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే లిఖిత పూర్వక, మౌఖిక ఆదేశాలను సైతం జారీశారు. మావోయిస్టులతో జరిగే ఆపరేషన్లలో చాలా మంది జవాన్లు అత్యంత క్లిష్టమైన సమయంలో సైతం విధుల్లో నిమగ్నం కాకుండా వారివద్ద ఉన్న సెల్‌పోన్లలో సంఘటనను చిత్రీకరిస్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా ఐజికి పక్కా సమాచారం అందింది. ఈ మేరకు భద్రతా బలగాల రక్షణ, భద్రత దృష్ట్యా సోషల్ మీడియా అకౌంట్లకు దూరంగా ఉండాలని జవాన్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల మావోయిస్టు అగ్రనేత బసవరాజు అలియాస్ నంబాళ్ల కేశవరావు హతమైన ఆపరేషన్ సహా పలు ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పాటు ఆన్‌లైన్ మాధ్యమాల్లో ప్రసారమయ్యాయి. ఎలాంటి పరిస్థితుల్లో సోషల్ మీడియా వేదికగా సమాచారం లీక్, షేర్ కాకూడదనే హెచ్చరికల నేపథ్యంలో అత్యంత భద్రతా, రక్షణ చర్యల్లో భాగంగా ఈ దండకారణ్యంలో డిజిటల్ సైలెన్స్‌కు ఐజి శ్రీకారం చుట్టారు. మరో ప్రక్క ఆపరేషన్ అనంతరం జవాన్ల మొబైల్ ఫోన్లను సైతం తనిఖీ చేసేందుకు సమర్పించాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జవాన్ల మొబైల్ ఫోన్లలో యూ ట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తొలగిస్తున్నారు.

# జిల్లాలో నేడు మంత్రి తుమ్మల పర్యటన

**- ఎర్త్ యూనివర్సిటీ స్థల పరిశీలన**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నేడు కొత్తగూడెంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా తో కలిసి పర్యటించనున్నారు. ఉదయం 10 గం.లకు కొత్తగూడెం ఎర్త్ యూనివర్సిటీ క్యాంపస్, మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ కాంప్లెక్స్‌లను సందర్శిస్తారు. అక్కడే వైస్‌ఛాన్స్‌లర్లతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. అనంతం యోగితా రాణా మధ్యాహ్నం 2 గం.లకు రామచంద్రా డిగ్రీ కాలేజీని పరిశీలిస్తారు. అనంతరం కొత్తగూడెం భవిత కేంద్రాన్ని పరిశీలించి కేజీవిబి పాఠశాలల్లో సాయంత్రం 6 గం. తర్వాత తనిఖీలు నిర్వహిస్తారు. బూర్గంపాడు టిజిఆర్‌జిఐఎస్‌ను పరిశీలించి విద్యార్థులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించే అక్కడే రాత్రి బస చేయనున్నారు.

# విద్యార్థుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** వర్షాకాలం కారణంగా విద్యార్థుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలం మంగువాయిబాడువ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు, తరగతి గదు లు, వంటశాల, పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం పదార్ధాలు,స్టోర్ రూం, డార్మిటరీ, లైబ్రరీ, బోధిస్తున్న పాఠ్యాంశాలను పరిశీలించారు. 1 నుండి 7 వరకు చదువుతున్న విద్యార్థుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉద్దీపకం 2 ప్రవేశపెట్టామని, పల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. తెలివితేటలు పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు లైబ్రరీలో ఉంచాలని, మెనూ ప్రకారం భోజనాలు వడ్డించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చుడాలని, విద్యార్ధులు వ్యాధుల భారిన పడితే వెంటనే వైద్యం చేయించాలని సూచించారు.సిబ్బంది స్థానికంగాఉండి విధులునిర్వహించాలన్నారు. కార్యక్ర మంలోహెచ్ఎంవీరమ్మ,డిప్యూటీవార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం విద్యార్థులను అలరిస్తోంది




**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఓ పిఓ చొరవతో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం విద్యార్ధులను అలరిస్తోందని కొత్తపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారావు అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 600 మందిని సందర్శనార్థం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కాపాడబడేందుకు పిఓ తీసుకున్న చర్యలు అభినందనీయం అన్నారు. ఇక్కడ చేసిన ఏర్పాట్లు, కళాకండాలు బాగున్నాయని, విద్యార్థులు అన్నింటిని తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. నేటి తరం విద్యార్థులకు పాతకాలపు ఆచర అలవాట్లు, పనిముట్లు, కట్టుబాట్లు తెలియడం అవసరమని, సంస్కృతి సంప్రదాయాలు అంతరించిపోకుండా చూడటం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం, నాగేశ్వరరావు, శివప్రసాద్, రమేష్, నేరంధర్, మాధవి, చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**ప్రజాపక్షం/పినపాక:** మండల పరిధిలోని ఈ బయ్యారం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ సురేష్ ఎనిమిది మంది పేకాట రాయుళ్లపై కేసు, రూ 46,500నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేకమైన పనులు ఎవరు చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థులు కంప్యూటర్ వితరణ






**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధిలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 198687 పూర్వ విద్యార్థులు మంగళవారం రూ 42,500 విలువ గల కంప్యూటర్, ప్రింటర్ వితరణ చేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే తలంపుతో కంప్యూటర్ వితరణ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించి, పాఠశాలకు, తల్లి దండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మీరు కూడా ఉన్నత స్థాయికి చేరిన తర్వాత చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలన్నారు. పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న పిల్లల చదువుల కొరకై అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పంపన మధు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, మిట్టకంటి వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబిలినేని మురళీకృష్ణ, ఎంపల్ల సిద్దారెడ్డి, అమరపూరి శారద, చావ రామకుమారి, తాళ్లూరి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు శంకరరావు, వీధుల రాంబాబు, శ్రీనివాసరావు, రవికుమార్, మున్నాలాల్, మంగయ్య, మూర్తి, జ్యోతి, కిరణ్ పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ



ప్రజాపక్షం/దమ్మపేటః మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ పార్టీ 15వ మండల మహాసభ స్థానిక మార్కెట్ యాడ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా ,రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి ఎస్ డి సలీం ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశ భవిష్యత్తుకి ఆశా కిరణం ఎర్ర జెండా ఏ అని అన్నారు, సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఎర్రజెండా నీ నిర్వహించిన ఎవరితరం కాదని పేదల పక్షాన ఎప్పుడూ కూడా పోరాడే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ భూమి లేని వారికి భూమి ఇచ్చిన చరిత్ర కేవలం మన పార్టీకే ఉంది అని అన్నారు. అదేవిధంగా దమ్మపేట మండలం లో కూడా ఎన్నో సంవత్సరాలు గా అనేక ఉద్యమాలు పోరాటాలకు ఎంత నరకం చేసి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు నిర్వహించి త్యాగాలు చేశారు అని పోడు ఉద్యమాలు, ఉద్యమాలు, లేని

**సిపిఐ మండల మహాసభలో సాబీర్ పాషా**

వారికి ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు పేదవారికి ఇల్లు రేషన్ కార్డులు ఇళ్ల పట్టాలు పోడుప ట్టాలు 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ పార్టీ డిమాండ్ చేసిందని అన్నారు. సిపిఐ పార్టీకి సేవలు చేసి అమలులైన యార్లగడ్డ భాస్కరరావు చిత్రపటానికి నివాళులర్పించి ఆయన చేసినటువంటి పోరాటాలను ప్రజలకి వివరించారు.

### సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా సుంకిపాక ధర్మ



సిపిఐ మండలం 15వ మండల మహాసభ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా సుంకి పాక ధర్మ ను, కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. 28 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యదర్శి తమపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని అన్నారు. సిపిఐ పార్టీ కోసం కృషి చేస్తామని తెలిపారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్

**- సహాయ కార్యదర్శిగా జితేందర్‌రెడ్డి**





ప్రజాపక్షం/ ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్‌రెడ్డి లు ఎన్నికయ్యారు. మధిరలో రెండు రోజుల పాటు జరిగిన మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సాంప్రదాయ కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించారు. ఏఐఎస్ఎఫ్‌లో పనిచేసిన సురేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్న సురేష్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జమ్ముల జితేందర్‌రెడ్డి చింతకాని మండలం నాగిలిగొండలో జన్మించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లో పనిచేసిన ఆయన రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర బాధ్యులుగా సుదీర్ఘ కాలం పనిచేశారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కొనసాగుతూ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

# దాశరథికి ఘన నివాళి



ప్రజాపక్షం/ ఖమ్మం : తెలంగాణ ప్రజల గొంతుకను తన కలంతో వినిపించిన మహనీయుడు దాశరథి కృష్ణమాచార్యులని పలువురు వక్తలు కొనియాడారు. దాశరథి జయంతి సందర్భంగా స్థానిక ట్యాంక్‌బండ్ వద్ద మంగళవారం దాశరథి కృష్ణాచార్యుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రం జాషువా సాహితి సంస్థ బాధ్యులు మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ జాతిని దాశరథి జాగృతం చేశారని రక్తసి నిజాం నవాబుపై తిరుగుబాటు చేసిన మహోన్నతుడు అన్నారు. తన సాహిత్యంతో కోట్లాది మంది మెదళ్లను కదిలించిన మహనీయుడన్నారు. దాశరథి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించండి

**-పూర్తి స్థాయిలో సాగునీటిని విడుదల చేయండి**
**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్**




ప్రజాపక్షం/ ఖమ్మం : వర్షాలు పడడంతో మెట్ట పంటలతో పాటు ఇతర పంటలకు కూడా యూరియా అవసరం ఏర్పడిందని యూరియా కొరత రాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూ గత 15 రోజులుగా జిల్లాలో సరైన వర్షాలు లేకపోవడంతో రసాయనిక ఎరువుల వాడకం లేదని గడిచిన మూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో రైతులు రసాయనిక ఎరువులను వాడుతున్నారని పత్తి, మొక్కజొన్న, ఇతర మెట్ట పంటలతో పాటు వర్షాల రాకతో వరి నాట్లు కూడా మొదలు కావడంతో యూరియా అవసరం పెరిగిందన్నారు. ప్రతి మండలంలోనూ ఎక్కువ సంఖ్యలో యూరియా విక్రయించే దుకాణాలను ఏర్పాటు చేయాలని పిఏ సిఎస్‌ల ద్వారా యూరియాను విక్రయించేవిధంగా చర్యలు తీసుకోవాలని గోవిందరావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగు చేస్తున్నారని, సాగర్ కాలువకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ అధికారులు రైతుల అవసరాలను గుర్తెరిగి తగు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పాముల కలకలం...!

**పరుగులు తీసిన చిన్నారులు**



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలంలోని బీల్యాతండా అంగన్వాడీ కేందంలో పాములు సంచరిస్తున్నాయి. రోజు మాదిరిగానే మంగళవారం అంగన్వాడీ టీచర్ పార్వతి కేంద్రం తాళాలు తీస్తుండుగా... ఒక్క సారిగా ఓ పాము గదిలోని నుంచి బయటకు వచ్చింది. దీంతో టీచర్ ఉలిక్కిపడి పరుగులు తీసింది. ఆమెతో పాటు చిన్నారులు కూడ ఆమె వెంట పరుగులు తీశారు. అంగన్వాడీ కేంద్రం చుట్టూ చెత్త చెదారం, రాళ్లు, మట్టి కుప్పలు పడేయటంతో పాములకు కేంద్రంగా మారింది. విష సర్పాలు అంగన్వాడీ కేందంలో బుస కొడుతున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన కేంద్రం లో పాములు సంచరిస్తున్నాయి. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# టియుడబ్ల్యూజె (ఐజెయు) నాల్గవ మహాసభను జయప్రదం చేయండి

**-హాజరుకానున్న ముగ్గురు మంత్రులు, ప్రజాప్రతినిధులు**
**-కలెక్టర్, సిపికి ఆహ్వానం**







ప్రజాపక్షం/ ఖమ్మం : టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభ ఈనెల 24న వైరాలో జరగనుందని ఈ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడిన ఏకైక సంఘమన్నారు. గత కార్యక్రమాలను సమిక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకునేందుకు ఈ మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారన్నారు. ఈ మహాసభకు హాజరు కావాలని మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్‌లను ఆహ్వానించామని వారు తెలిపారు. డిపిఆర్‌వో ఎండి గౌస్‌ను కూడా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని కృష్ణమురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ సీనియర్ నాయకులు నలజాల వెంకట్రావు, మైసా పాపారావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధనాచారి, నగర నాయకులు ఏలూరి వేణుగోపాల్, కళ్యాణ్, శ్రీనివాస్, ఆహ్వాన సంఘ బాధ్యులు కొత్తా వెంకటేశ్వరరావు, రాజారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లలోకి చేరిన వర్షపునీరు

**-తడిసి ముద్దయిన నిత్యావసర సరుకులు, దుస్తులు**



ప్రజాపక్షం/నేలకొండపల్లి : వర్షం నీరు కాలనీ ని ముంచేత్తింది. ఇళ్లలో నిత్యవసర సరుకులు, వస్త్రలు తడిసి ముద్దైయ్యాయి. నీళ్లలోనే జాగారం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం ఎస్సీ కాలనీ మంగళవారం కురిసిన వర్షం జోరుకు ఇళ్లు నీటిలో మునిగిపోయాయి. దంచికొట్టిన వాన వలన గ్రామంలో వర్షపు నీటి వరద కాలనీ ని ముంచేత్తింది. పలువురు ఇళ్లలోకి నీరు చేరి ఇంట్లో ఉన్న బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు, వస్త్రలు, సిమెంట్ బస్తాలు, ధాన్యం బస్తాలు నీటిలో మునిగిపోయాయి. మొత్తం తడిసిపోయాయి. ఇంటి నిండా నీరు చేరటంతో చెరువు ను తలపిస్తున్నాయి. కాలనీ వాసులు వర్షం వలన తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గ్రామం లోని వరద మొత్తం కాలనీ పై పడటంతో ప్రజలు అవసలు పడుతున్నారు. కాలనీ లో ముంపు కు గురికాకుండాప్రత్యామ్నయం చర్యలు తీసుకోవాలని సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు, బెల్లం శ్రీనివాసరావు లు అధికారులను కోరారు.

# అశ్వారావుపేటలో భారీ వర్షం

**- రైతుల్లో చిగురించిన ఆశ**



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : అశ్వారావుపేట మండలంలో గత 20 రోజులుగాపైగా వర్షాలు లేక రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తుండగా మంగళవారం కురిసిన భారీ వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలో అషాడమాసంలో ఇప్పటి వరకు వర్షాలు లేకపోవడంతో ఆకుమడులు వాడిపోయి పత్తి గింజలు సైతం మొక్కలు కన్పించకుండా ఎర్రబారిపోవటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. నాలుగు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు పడుతాయని వాతావరణశాఖ వెల్లడించటంతో మంగళవారం ఉదయం మబ్బులు కమ్ముకుని సాయంత్రం భారీ వర్షం కురవడంతో రైతుల్లో ఆశ చిగురించింది. గత ఏడాది ఈ సమయానికే భారీ వర్షాలు కురిసి వరి నాట్లు వేయగా ఈ ఏడాది వరి నాట్లు వేసేందుకు నీరు లేక రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తుండగా భారీ వర్షం కురవడంతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నారు.

# వైద్య శిబిరం విజయవంతం

ప్రజాపక్షం/ అశ్వారావుపేట : మండల పరిధిలోని కంట్లం గ్రామంలో గుమ్మడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ మధులిక రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో మురునీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారుఉ. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, రాధ, ఆశాలు పాల్గొన్నారు.